## విలేకరులు కావలెను

**రన్ న్యూస్ తెలుగు దినపత్రిక**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న రన్ న్యూస్ తెలుగు దిన పత్రికకు పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను. ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

**సెల్ : 94932 79768**

ఎడిటర్ దాసరి మధుసూదన్



RNI No. TGTEL/25/A4367

# రన్ న్యూస్

ప్రతి అక్షరం ప్రజల కోసం

జాతీయ తెలుగు దిన పత్రిక






PUBLISHED FROM : WARANGAL | సంపుటి : 1 | సంచిక : 188 | సోమవారం 15 జూన్ 2026 | ఎడిటర్ : దాసరి మధుసూధన్ | పేజీలు :4 | వెల : 4/-


## అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సీఎం బ్రేక్‌ఫాస్ట్



- విద్యార్థులకు రేవంత్ సర్కార్ అదిరిపోయే గుడ్‌న్యూస్..
- వేసవి సెలవులు ముగించుకొని.. మళ్లీ స్కూల్ బాట పట్టనున్న విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అదిరిపోయే శుభవార్త
- ఈ విద్యా సంవత్సరం నుంచి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించబోతుంది
- ఇందుకు సంబంధించి ఇప్పటికే విద్యాశాఖ అన్ని ఏర్పాటు
- అన్ని స్కూళ్లలో సోమవారం నుంచి ఈ పథకం ప్రారంభం

హైదరాబాద్

సుదీర్ఘ వేసవి విరామానికి తెరపడింది. సరికొత్త ఆశలు, ఆశయాలతో తెలంగాణ వ్యాప్తంగా సోమవారం నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. దాదాపు 50 రోజుల పాటు సెలవుల మజాను ఆస్వాదించిన విద్యార్థులు. సోమవారం నుంచి మళ్లీ పుస్తకాల సంచులు సర్దుకుని క్లాస్‌రూమ్‌ల వైపు అడుగులు వేయనున్నారు. విద్యార్థుల రాకతో ఇన్నాళ్లూ నిశ్శబ్దంగా ఉన్న స్కూల్ ఆవరణలన్నీ మళ్లీ - మిగతా3లో



భారతదేశానికి ఎలాంటి

## సంక్షోభం లేదు

- కానీ రాహుల్ ప్రజల్లో భయాలు సృష్టిస్తున్నారు
- మోదీని విమర్శించే నెపంతో ప్రజల విజయాలను రాహుల్ తక్కువ చేసి మాట్లాడుతున్నారు
- కాంగ్రెస్ అగ్రనేతపై మండిపడిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్
- కరోనా, పశ్చిమాసియా సంక్షోభం వంటి సవాళ్లు ఎదురైనా భారత్ అద్భుతమైన ప్రగతిని సాధించింది

క్షేత్రస్థాయిలో ఉండని అధికారులపై

# కఠిన చర్యలు



- వర్షాలు, ప్రకృతి విపత్తులపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- అధికారులకు కీలక ఆదేశాలు
- వర్షాకాలంలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం
- ప్రాజెక్టుల నిర్వహణ మాన్యువల్ ప్రకారం జరగాలని ఆదేశాలు

హైదరాబాద్

వర్షాల నేపథ్యంలో ప్రాజెక్టుల వద్ద పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రాజెక్టుల నిర్వహణ మాన్యువల్ ప్రకారం జరగాలని స్పష్టం చేశారు. వర్షాలు, ప్రకృతి విపత్తులపై సమీక్ష నిర్వహించిన సీఎం వర్షాకాలంలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రాజెక్టుల సీఈలు, ఎస్‌సీలు సీజన్‌లో స్థానికంగా ఉండాలని ఆయన ఆదేశించారు. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ఇంజినీర్లు ప్రాజెక్టులను వదిలివస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రాజెక్టుల నిర్వహణ, గేట్ల మరమ్మతులకు తక్షణమే - మిగతా3లో

## ఈ ఎక్స్‌ప్రెస్ ఆగేదేలేదు

- 'భారత్ ఇన్నోవేట్స్' కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ
- ప్రపంచం కోసం సాంకేతికను అభివృద్ధి చేయండి
- భారత్ వేగంగా, విస్తృత స్థాయిలో ఆవిష్కరణలు చేస్తోంది
- స్థిరమైన భవిష్యత్తు కోసం ఆవిష్కరణలు చేస్తోంది
- భారత్-ఫ్రాన్స్ మధ్య ప్రత్యేక భాగస్వామ్యం ఉంది
- ఇందులో నమ్మకం, ఆవిష్కరణ, స్ఫూర్తి, ఉమ్మడి దార్శనికత ఉన్నాయి



మెజారిటీ సాధన దిశగా

# ఎన్‌డీఏ అడుగులు



- రాజ్యసభలో 2/3 మెజారిటీ దిశగా ఎన్‌డీఏ
- మరి లోక్‌సభ మాటేమిటి?
- లోక్‌సభలో మాత్రం ఆ మ్యాజిక్ ఫిగర్‌కు ఎన్‌డీఏ కూటమి ఇంకా దూరంలోనే ఉంది.
- టీఎంసీలో తలెత్తిన అంతర్గత తిరుగుబాటు బలాన్ని చేకూర్చే అవకాశం ఉంది.

హైదరాబాద్

బంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్‌లో మొదలైన తిరుగుబాటు, కేంద్రంలోని అధికార ఎన్?డీఏ కూటమికి పార్లమెంట్‌లో కలిసిరానుంది. కీలకమైన రాజ్యాంగ సవరణ బిల్లులను ఆమోదించుకోవడానికి అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ సాధన దిశగా ఎన్‌డీఏ అడుగులు వేస్తోంది. తాజాగా జరిగిన రాజ్యసభ ఎన్నికలు, టీఎంసీ ఎంపీల రాజీనామాలతో ఎగువ సభలో ఎన్‌డీఏ బలం పెరిగి మూడింట రెండొంతుల మెజార్టీకి చేరువైంది. లోక్‌సభలో మాత్రం ఆ మ్యాజిక్ ఫిగర్‌కు ఎన్‌డీఏ కూటమి ఇంకా దూరంలోనే ఉంది. పార్లమెంటు ఉభయ సభల్లోనూ మూడింట రెండొంతుల మెజారిటీని సాధించేందుకు ప్రయత్నిస్తున్న ఎన్‌డీఏకు, టీఎంసీలో - మిగతా2లో

## మీనాక్షికి సీఎం రేవంత్ వెన్నుపోటు పొడిచారు

- "రేవంత్ పాలనకు సగం సమయం ముగిసింది
- రేవంత్ సినిమాకు ఇంటర్వెల్ అయిపోయింది
- ఇక శుభం కార్డే. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది
- కాంగ్రెస్ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు"



హైదరాబాద్

మీనాక్షి నటరాజన్‌కు రేవంత్ వెన్నుపోటు పొడిచారంటూ మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఆదివారం ఆయన ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడుతూ.. మీనాక్షి నటరాజన్‌పై రేవంత్ దొంగ కేసులుపెట్టించారని.. ఇక్కడి కేసు విషయాలు రేవంత్.. బీజేపీ నేతలకు చెప్పారంటూ ఆరోపించారు. "రేవంత్ పాలనకు సగం సమయం ముగిసింది. రేవంత్ సినిమాకు ఇంటర్వెల్ - మిగతా3లో



శివసేన (యూబీటీ)లో చీలిక

## 'ఆపరేషన్ టైగర్'పై పార్టీ ఏమందంటే

- "మా 9 మంది ఎంపీలు అందరు కలిసికట్టుగానే ఉన్నారు
- 'ఆపరేషన్ టైగర్' పేరుతో జరుగుతున్న ప్రచారాన్ని నమ్మవద్దు"
- మేము 'ఆపరేషన్ వూల్ఫ్' ప్రారంభించనున్నాం
- స్పష్టం చేసిన శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్

రాష్ట్రంలో ఈ మూడు రోజులు

# భారీ వర్షాలు

- ప్రస్తుతం రాష్ట్రంలో నెమ్మదిగా కదులుతున్న నైరుతి రుతుపవనాలు
- వచ్చే నాలుగైదు రోజుల్లో రాష్ట్రమంతటా విస్తరించే అవకాశం
- ఈనెల 18, 19, 20 తేదీల్లో రాష్ట్రంలో భారీవర్షాలు కురిసే అవకాశం



హైదరాబాద్

తెలంగాణ ప్రజలకు వాతావరణశాఖ చల్లని కబురందించింది. రాగల 3,4 రోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ప్రస్తుతం రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు నెమ్మదిగా కదులుతున్నాయని, వచ్చే నాలుగైదు రోజుల్లో రాష్ట్రమంతటా విస్తరించే అవకాశం ఉందని వెల్లడించింది. ఈనెల 18, 19,20 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. గరిష్ఠ ఉష్ణోగ్రతల్లో మరో 3 రోజులపాటు మార్పు ఉండదని పేర్కొంది. ఇవాళ, రేపు కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని 30-40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. దక్షిణ కోస్తాంధ్రకు ఆనుకుని ఉన్న ద్రోణి పశ్చిమ మధ్య - మిగతా3లో



## అమెరికా ఆదేశాలను మోదీ పాటిస్తున్నారు

- ప్రధానిపై రాహుల్ గాంధీ ఫైర్
- భారతీయుల మరణానికి కారణమైన అమెరికా కనీసం క్షమాపణలు కూడా చెప్పలేదు
- పైగా ఆదేశాలు జారీ చేస్తోంది
- సార్వభౌమాధికారం ఉన్న ఏ దేశమైనా ఇలాంటి భాషను సహిస్తుందా
- మోదీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు

# మిషన్ భగీరథ నీరు రాక అవస్థలు పడుతున్న అక్కల్ చెడ గ్రామస్థులు.

చోద్యం చూస్తున్న అధికారులు...

**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి జూన్ 14.** చెన్నరావుపేట మండలం అక్కల్ చెడ గ్రామంలో గత మూడు రోజులుగా మిషన్ భగీరథ నీరు రాక గ్రామస్థులు తండా వాసులు ఇబ్బందులకు గురి అయిన సంఘటన గ్రామంలో నెలకొంది. గ్రామంలో పైపు లైన్ డ్యామేజ్ కావడం వలన నీరు రావడం లేదని గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ మిషన్ భగీరథ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు సిబ్బందిని పంపించారు.అనంతరం వారు పైపు లీకేజిని గుర్తించి మరమ్మత్తు చేయగా త్రాగు నీరు వస్తుందని ఎదురు చూస్తున్న గ్రామస్థులకు నిరాశే ఎదురయ్యింది.నీరు రావడం లేదని గమనించిన సర్పంచ్ స్థానిక గ్రామ పంచాయతీ సిబ్బంది వెళ్లి చూడగా మిషన్ భగీరథ సిబ్బంది ఇనుప వాచర్



పెట్టి గ్రామానికి నీటి సరఫరా పూర్తిగా నిలిపివేశారని గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ ఆవేదన వ్యక్తం చేసారు.మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం మిషన్ భగీరత సిబ్బంది అలసత్వం వలన మూడు రోజులు నీరు రాక గ్రామస్తులు



ఇబ్బందులకు గురయ్యారని గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ ఈ రోజు ఉదయం గ్రామ పంచాయతీ ట్యాంకర్ ద్వారా నీటిని అందించారు. మిషన్ భగీరథ అధికారులు వెంటనే స్పందించి అక్కచెరకు నీటిని అందించేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం తెలిపిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి జూన్ 14.** వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలోని మామునూరును నూతన మండల కేంద్రంగా ప్రకటించాలని మామునూరు మండల సాధన సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షల్లో భాగంగా 9వ రోజు దీక్షా శిబిరాన్ని సందర్శించి దీక్ష చేసిన వారికి సంఘీభావం తెలియజేసిన నర్సంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ,మాజీ జెడ్పీ ఛైర్మన్ సుధీర్ బాబు మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పైపు లైన్ పనులను ప్రారంభించిన సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి జూన్ 14.** చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ గ్రామంలో త్రాగు నీటి పైపు లైన్ ని గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ ప్రారంభించారు.గ్రామంలోని తేజవత్ తండా వాసులు మిషన్ భగీరథ పైపుల కనెక్షన్ లేక త్రాగు నీరు సరిగ్గా అందక ఇబ్బందులకు గురి అవుతున్న విషయాన్ని గమనించిన గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ గ్రామస్తులతో కలిసి ఈ రోజు పైపు లైన్ ని ప్రారంభించారు..ఈ సందర్భంగా తండా వాసులు గ్రామ సర్పంచ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు పులిశెరు రాజేందర్ గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లావుడ్యా వెంకన్న వార్డు సభ్యులు ఇస్లావత్ స్వరూప వీరు బాధవత్ సురేష్ మైనారిటీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ కయాజ్, బాధవత్ వీరు, ఇస్లావత్ రాంచంద్రు, భద్రు, బాధవత్ బీమా ,తేజవత్ స్వామి ,లావుడ్యా రమేష్ ,మూడు బాలు తండా వాసులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి డాన్స్ కాంపిటీషన్- చెర్రీ డాన్స్ స్టూడియో

ఆసక్తిగా ఉన్న డాన్సర్లు పేర్లు నమోదు చేసుకోగలరు : బొజ్జ హేమంత్ (చెర్రీ డాన్సర్ )




**రన్ న్యూస్ / వరంగల్ జిల్లా ప్రతినిధి** చెర్రీ డాన్స్ స్టూడియో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి డాన్స్ కాంపిటీషన్ పోస్టర్ ను ఆదివారం పరకాల ఎస్ఐ మరియు 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచందర్ అలాగే పరకాల సీనియర్ కొరియోగ్రాఫర్ ఏకు నరేష్ సోదరుడు కార్తీక్ చేతుల మీదుగా చెర్రీ డాన్స్ స్టూడియో జిల్లాస్థాయి కాంపిటీషన్ పోస్టర్ను విడుదల చేయడం జరిగింది చెర్రీ డాన్స్ స్టూడియో వారు మాట్లాడుతూ పరకాలలో ఒక పెద్ద కాంపిటీషన్ మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్నాము కాబట్టి టాలెంట్ ఉండి కూడా ఒక వేదిక దొరక లేక ఎంతో మంది వారి కళా ప్రతిభ మర్చిపోతుంటారు అలాంటి వారి కోసం ఇది ఒక మంచి అవకాశం ఒక మంచి వేదిక అని పేర్కొన్నారు ఈ కాంపిటీషన్ కి ఎంట్రీ ఆదివారంతోనే మొదలైంది కాబట్టి ఆసక్తి ఉన్నవారు (సోలో, జోడి, గ్రూప్) ఎవరైనా పేరు నమోదు చేసుకోవాలన్నారు. అలాగే ఈ కాంపిటీషన్ లో గెలిచిన వారికి సెలబ్రిటీస్ చేతుల మీదగా షీల్డ్, ప్రైజ్ మనీ ,సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుంది కాంపిటీషన్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా షీల్డ్ సర్టిఫికెట్ అందిస్తారు ఈ అవకాశాన్ని వదులుకోకుండా మీరు సద్వినియోగం చేసుకొని ఈ లోపల ఉన్న టాలెంట్ ఈ వేదికపై చూపించి ఇంకెన్నో డాన్స్ కాంపిటీషన్లో పాల్గొని మన పరకాల ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని పరకాలలో కూడా కళాకారులు ఉన్నారని నిరూపించాలని వారు అన్నారు మరిన్ని వివరాల కోసం చెర్రీ డాన్స్ స్టూడియోను సంప్రదించండి :9618841305.

## ఆర్టీసీ అమరవీరుడు శంకర్ గౌడ్ కుటుంబానికి జహీరాబాద్ డిపో సిబ్బంది అండ.

రూ. 85,000 వేలు ఆర్థిక సాయంతో చేయూత.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి జూన్ 14.** ఇటీవల జరిగిన ఆర్టీసీ సమ్మె కాలంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆత్మబలిదానం చేసుకున్న నర్సంపేట డిపో డ్రైవర్ కీ.శే. కోల శంకర్ గౌడ్ కుటుంబానికి అదే డిపోకి చెందిన కండక్టర్ గొలనకొండ వేణు ఆధ్వర్యంలో జహీరాబాద్ డిపో ఉద్యోగులు 85 వేలు ఆదివారం ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు.శంకర్ గౌడ్ కుటుంబం నర్సంపేట పట్టణంలో నివసిస్తున్న అద్దె ఇంట్లో అతని త్యాగాన్ని స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి మౌనం పాటించారు.ఈ సందర్భంగా మెదక్ రీజియన్, సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ డిపో సిబ్బంది మాట్లాడుతూ... శంకర్ గౌడ్ ఆత్మబలిదానం ఆర్టీసీ కార్మిక లోకానికి తీరని లోటు.ఆయన ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలి. కష్టకాలంలో ఉన్న వారి కుటుంబానికి మా జహీరాబాద్ డిపో తరపున ఇది చిన్న సాయం. భవిష్యత్తులో కూడా వారికి అండగా ఉంటాం అని తెలిపారు.ఆర్టీసీ కార్మికుల ఐక్యతకు, సాటి కార్మికుడి పట్ల ఉన్న ప్రేమకు ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచింది. సాయం అందించిన జహీరాబాద్ డిపో సిబ్బందికి శంకర్ గౌడ్ భార్య హేమలత, కుమారుడు హేమంత్, కుమార్తె షామిలి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డిపో సిబ్బంది గౌతం నర్సింహులు, జీవన్ కొండాపురం, మహంకాళి మానిక్, ఎంబి. స్వామి, బైండ్ల నరేష్, మణివర్ధన్, నర్సంపేట డిపో కండక్టర్ గొలనకొండ వేణు తదితరులు పాల్గొన్నారు.

## చేగువేరా ఆశయ స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై విద్యార్థులు ఉద్యమించాలి.

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ నాయకులు కర్రె బిక్షపతి.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి జూన్ 14.** అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో విప్లవ వీరుడు చేగువేరా 98వ జయంతి సందర్భంగా జిల్లా కార్యాలయంలో ఘనంగా పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ నాయకులు కర్రె బిక్షపతి మాట్లాడుతూ చేగువేరా జీవితం ప్రపంచ యువతకు, విద్యార్థులకు పోరాట స్ఫూర్తికి చిరునామా అని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాజిక అసమానతలు, దోపిడీ, అన్యాయాలకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన చేగువేరా నేటి యువతకు ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు.సమాజంలో మార్పు కోసం కేవలం విమర్శలు చేయడం సరిపోదని, ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి ఉద్యమాల ద్వారా పరిష్కారం సాధించే దిశగా ముందుకు సాగాలని చేగువేరా బోధించారని అన్నారు.నేడు దేశంలో విద్య క్రమంగా కార్పొరేట్ వ్యాపారంగా మారుతోందని, పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్య అందని ద్రాక్షగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల కొరత, ఖాళీ అధ్యాపక పోస్టులు, స్కాలర్‌షిప్‌ల జాప్యం, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ వంటి సమస్యలు విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయని అన్నారు.ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా కార్యదర్శి భాష బోయిన సంతోష్ మాట్లాడుతూ.చేగువేరా ఆశయాలు కేవలం చరిత్ర పుస్తకాలకే పరిమితం కావద్దని, సమాజంలో ఉన్న అన్యాయాలపై ప్రశ్నించే ధైర్యాన్ని యువత పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. విద్య హక్కు కోసం, సమాన విద్యా అవకాశాల కోసం, ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం విద్యార్థి ఉద్యమాలు మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ యువజన నాయకులు వెంకట రాజం మాట్లాడుతూ. ప్రపంచాన్ని మార్చాలని కలలు కనడం మాత్రమే కాదు, ఆ మార్పు కోసం కష్టపడే త్యాగస్ఫూర్తి కూడా యువతలో ఉండాలని చేగువేరా తన జీవితంతో నిరూపించారని పేర్కొన్నారు. నేటి విద్యార్థులు ఉద్యోగాలు, విద్య, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం సంఘటితంగా పోరాడినప్పుడే నిజమైన నివాళి అర్పించిన వారవుతారని అన్నారు.అనంతరం చేగువేరా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల భానుప్రసాద్ భీమారం అధ్యక్షులు కందగట్ల అజయ్ జిల్లా నాయకులు అస్రఫ్, రాము, యం వినిల్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ?కుమ్మర్ల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

: రాజ్ కోటి సముద్రాల తెలంగాణ కుమ్మరి యువసేన రాష్ట్ర కార్యదర్శి ?హనుమకొండ



**హనుమకొండ జూన్ 14 రన్ న్యూస్** తెలంగాణలో కుమ్మరుల సామాజిక, ఆర్థిక ఎదుగుదల కోసం ప్రభుత్వం వెంటనే ప్రత్యేక “కుమ్మర్ల కార్పొరేషన్” ఏర్పాటు చేయాలని తెలంగాణ కుమ్మరి సంఘం ( టి కె ఎస్ రి.నెం. 1355/2007) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ?తెలంగాణ కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో సంఘం ప్రతినిధులు మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ కుమ్మర యువసేన రాష్ట్ర కార్యదర్శి సముద్రాల రాజ్ కోటి మాట్లాడుతూ.. శతాబ్దాలుగా సమాజానికి సేవ చేస్తున్న కుమ్మరులు నేడు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని, వారిని ఆదుకోవడానికి కార్పొరేషన్ ఏర్పాటు ఎంతో అవసరమని పేర్కొన్నారు. సాంప్రదాయ వృత్తులకు పూర్వవైభవం తేవడంతో పాటు, కుమ్మరి యువతకు ఉపాధి, రుణ సదుపాయాలు కల్పించాలని కోరారు. ?ఈ సమావేశంలో సంఘం ముఖ్య నేతలు ప్రత్యేక కండువాలు ధరించి పాల్గొన్నారు. ప్రభుత్వం తమ డిమాండ్లపై సానుకూలంగా స్పందించకపోతే రాబోయే రోజుల్లో ఆందోళనలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు

## లెజెండరీ కెయూ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం సక్సెస్.. అధ్యక్షుడు బోనగాని యాదగిరి గౌడ్ వెల్లడి



హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ గ్రౌండ్లో రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో,తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం, రక్తం అవసరం ఉన్న వారి కోసం లెజెండరీ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బోనగాని యాదగిరి గౌడ్,ప్రధాన కార్యదర్శి అర్షం సదానందం ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం జూన్ 14 పురస్కరించుకుని ఆదివారం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా పరకాల ఆర్డీవో డీఎస్. వెంకన్న, కేయూ పాలక మండలి సభ్యులు చిర్ర రాజు గౌడ్ హాజరై ప్రారంభించారు. వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం అయిందని అధ్యక్షుడు బోనగాని యాదగిరి గౌడ్ మీడియాకు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్లా రక్తదానం మిన్న అన్నారు.ప్రతిఒక్కరూ రక్తదానం చేయడం వల్ల ఎన్నో కుటుంబాలకు మేలు చేసిన వారం అవుతామని తెలిపారు. ఈ సందర్భంగా లెజెండరీ కేయూ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు 52 మంది పాల్గొని రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి సీఐ బూర రాజగోపాల్ గౌడ్,హనుమకొండ జిల్లా ఫిషరీష్ డిపార్ట్మెంట్ ఎడి.పిల్లి శ్రీపతి, లెజెండరీ కేయూ వాకర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అర్షం సదానందం, ఉపాధ్యక్షుడు తుపాకుల రవి,ఆర్గనైజింగ్ సెక్రటరీ పస్తం అనిల్,నామసాని నాగరాజు యాదవ్, బండారి వేణు, ఏరుకొండ పవన్ గౌడ్, రమేష్, వెంకటేశ్వర్లు,బాలు నాయక్,దండే రఘు, అనురామ చౌదరి అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సింహులపేట పోలీసుల కార్డాన్ సెర్చ్.

**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి జూన్ 14.** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నర్సింహులపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు తండాల్లో తెల్లవారుజామున ముమ్మర కార్డాన్ సెర్చ్ నిర్వహించారు.ఉదయం 5 గంటల నుంచి 7 గంటల వరకు ఏకకాలంలో నిర్వహించిన తనిఖీలకు తొర్రూరు డీఎస్పీ నాయకత్వం వహించగా, సీఐ పర్యవేక్షణలో పలువురు ఎస్ఐలు, సర్కిల్



సిబ్బంది పాల్గొన్నారు.గోప తండ, వాస్రం తండ, మూడ్ తండ, జగ్గు తండ, లాలి తండాల్లో విస్తృతంగా సోదాలు చేపట్టారు.తనిఖీల్లో సుమారు 550 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేయగా, 32 లీటర్ల గుడుంబా (నాటు సారాయి), 50 కిలోల నల్ల బెల్లం, 3 కిలోల పట్టికను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు నర్సింహులపేట ఎస్ఐ బానోతు వెంకన్న తెలిపారు.

## మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఆత్మీయ పరామర్శ



**రన్ న్యూస్ / వరంగల్ జిల్లా ప్రతినిధి** వరంగల్:గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్,16వ డివిజన్ ధర్మారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గోదాసి సూరయ్య సతీమణి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గోదాసి చిన్న మరియు గోదాసి వీరేశంల మాతృమూర్తి కి.శే. గోదాసి కుమార నిన్న మరణించడం జరిగింది ఆ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు గారు ధర్మారంలోని వారి స్వగృహానికి చేరుకుని కోమలమ్మ పార్థివ దేహాన్ని సందర్శించారు ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు వారి కుటుంబ సభ్యులు అధైర్య పడవద్దని అండగా ఉంటామని ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు మనోధైర్యాన్ని కల్పించారు

## యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం విజయవంతం..స్విమ్మర్ రాజు వెల్లడి




ప్రపంచ రక్త దాతల దినోత్సవన్ని పురస్కరించుకొని యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో జూన్ 14 , 2026 ఆదివారం రోజున తలసేమియా బాధితులను కాపాడేందుకు రక్తదాన శిభిరంను ఏర్పాటు చేసి రక్తదానం చేయడం జరిగింది.ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిదులుగా రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణు గోపాల్, పోట్లపెల్లి శ్రీనివాస్ రావు, శ్రీ రామ్ కళ్యాణ్ (మ్యుజిషన్), సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ విచ్చేసి ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కోరారు. ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు తమ రక్తాన్ని దానం చేసిన రక్తదాతలను అబినందించినారు. తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు), గుల్లెపెల్లి శివ కుమార్ ఆర్గనైజర్లను, రక్తదాతలను రెడ్ క్రాస్ పాలకవర్గం పక్షాన అబినందించారు. ఈ రక్తదాన శిబిరంలో హనుమకొండ రెడ్ క్రాస్ జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణుగోపాల్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, రెడ్ క్రాస్ డాక్టర్ డాక్టర్ కిషన్ రావు, దేవునూరి ఆనంద్, రక్తదాత లోకేష్, హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకు సిబ్బంది ప్రదీప్ శర్మ, శివ కృష్ణ, శంకర్, చిలువేరు శంకర్, యువ నేతాజీ ఫౌండేషన్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), గుల్లెపెల్లి శివ కుమార్ (రెడ్ క్రాస్), పోలీస్ కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, ఉప్పరపల్లి రాజ్ కుమార్,ఊరటి రవి కుమార్, అలువాల పృధ్వి, యాద రవికుమార్,పల్లె రాజిరెడ్డి,రాకేష్, భావన, సునీత, నరేష్, నవీన్, రవి కుమార్, రెడ్ క్రాస్ సిబ్బంది రవీందర్, చరణ్, వినయ్, పోశాలు,ఈ రక్తదాన శిబిరంలో 51 మంది రక్తదాతలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా 108 జంటలతో కొమ్మల విష్ణు ప్రియ గార్డెన్ లో మహా చండీయాగం.

రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చిన భక్తులు.

సంస్కృతి ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్.




**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి జూన్ 14.** వరంగల్ జిల్లా గీసుకొండ మండలం కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ప్రక్కన ఉన్న విష్ణు ప్రియ గార్డెన్లో ఆదివారంనాడు 108 జంటలచే మహా చండీయాగం ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంటూరు,హైదరాబాదు, హనుమకొండ, జమ్మికుంట, సిద్దిపేట, వరంగల్, గీసుకొండ, నర్సంపేట్ ,దుగ్గొండి నుండి రాష్ట్రవ్యాప్తంగా వేలాది భక్తులు తరలివచ్చి మహా చండి యాగంలో పాల్గొనడం జరిగింది. ఈ మహా చండీయాగం గత రెండు సంవత్సరాల క్రితం కూడా ఇదే విష్ణు ప్రియ గార్డెన్లో 108 జంటల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని మేనేజింగ్ డైరెక్టర్ కక్కర్ల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జంటలకు పసుపు కుంకుమలు చీర శారలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే దేవు సాంబయ్య, సంస్కృతి ఫౌండేషన్ చైర్మన్ నన్యం రాజ్యలక్ష్మి మేనేజింగ్ డైరెక్టర్ కక్కర్ల శ్రీనివాస్ గౌడ్, కపర్తి శర్మ టీం అయ్యా వార్లు పాల్గొనడం జరిగింది.

## లయన్స్ సేవా కార్యక్రమాల విస్తరణకు కృషి



**రన్ న్యూస్ ప్రతినిధి --- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా । 14-06-2026** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని సూర్య ప్యాలెస్ హోటల్లో లయన్ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో లయన్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్స్, సెక్రటరీస్, ట్రెజరర్స్ స్కూలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని 40 క్లబ్‌లకు చెందిన ప్రెసిడెంట్లు, సెక్రటరీలు, ట్రెజరర్లు, ఆర్‌సీలు, జెడ్సీలు, పీడీజీలు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా గవర్నర్ కేవీ ప్రసాద్ హాజరై సేవా కార్యక్రమాల ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా కాబోయే వీడీజీ-1 ఎం. ప్రభాకర్ రెడ్డి, వీడీజీ-2 ఎడవల్లి కృష్ణ, వీడీజీ-3 లగడపాటి ప్రభాకర్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా ప్రజలకు సేవ చేయడం ఎంతో సంతృప్తినిస్తుందని తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని క్లబ్‌ల అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహించే ప్రతి క్లబ్‌కు రూ.10 వేల ప్రోత్సాహక సహాయం అందజేస్తామని ఎడవల్లి కృష్ణ ప్రకటించారు. యువత, ఉద్యోగులు లయన్స్ క్లబ్ సభ్యత్వం పొందేందుకు ముందుకు రావాలని, ప్రభుత్వ ఉద్యోగులు కూడా సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావచ్చని సూచించారు. ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అండగా నిలిచామని, రానున్న రోజుల్లో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైస్ గవర్నర్-1 సతీష్ కుమార్, పీడీజీలు మోహన్ రెడ్డి, శివ ప్రసాద్, కోటేశ్వరరావు, గోపాల్ రెడ్డి, రాఘవరెడ్డి, జీఎల్‌టీ కోఆర్డినేటర్లు శివశంకర్, రాయల శాంతయ్య, పితాని సత్యనారాయణ, జేబీ మోహన్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రేడియేషన్ చికిత్సలో సరికొత్త విప్లవం ఎమ్మార్ లైనక్ క్యాన్సర్ రోగులకు వరం. యశోదా హాస్పిటల్స్ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సునీత

ప్రజలు ఈ అత్యాధునిక అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

--మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి




**రన్ న్యూస్ జమ్మలమడుగు/ కడప జిల్లా జూన్ 14 :** క్యాన్సర్ మహమ్మారిపై పోరాటంలో రేడియేషన్ చికిత్స సరికొత్త పుంతలు తొక్కుతోందని, అందులో భాగంగా ప్రవేశపెట్టిన ఎమ్మార్ లైనక్ టెక్నాలజీ రేడియేషన్ వైద్యంలో ఒక కొత్త యుగానికి నాంది పలికిందని హైదరాబాద్ హైటెక్ సిటీ యశోదా హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్టు, క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సునీత పేర్కొన్నారు. ఆదివారం జమ్మలమడుగు ఆర్ అండ్ బి బంగ్లా నందు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ అత్యాధునిక సాంకేతికతపై మీడియాకు సమగ్ర వివరాలు వెల్లడించారు.ఎమ్మార్ లైనక్ టెక్నాలజీ ప్రత్యేకతలు ఇవే..సాధారణంగా రేడియేషన్ థెరపీ అనగానే రోగులలో సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయేమోననే భయాలు ఉంటాయని, వాటన్నింటికీ చెక్ పెడుతూ యశోదా హాస్పిటల్స్ ఈ అత్యాధునిక చికిత్సను అందుబాటులోకి తెచ్చిందని డాక్టర్ సునీత వివరించారు.ఈ సరికొత్త మిషన్‌లో ఎంఆర్ఐ స్కాన్ మరియు లీనియర్ యాక్సిలేటర్ రెండు కలిసి ఒకేచోట పనిచేస్తాయి.ప్రతిరోజూ ట్రీట్మెంట్ ప్రారంభించే ముందు రోగికి ఆటోమేటిక్‌గా ఎమ్మారై స్కాన్ జరుగుతుంది. దీనివల్ల ఆ రోజు శరీరంలో ట్యూమర్ యొక్క ఖచ్చితమైన ఆకారం, సైజు, స్థానం స్పష్టంగా తెలుస్తాయి.రేడియేషన్ కేవలం ట్యూమర్ ఉన్న ప్రాంతానికే ఇవ్వబడుతుంది. పక్కనే ఉండే ఆరోగ్యకరమైన అవయవాలపై ఎలాంటి ప్రభావం పడదు. సాధారణ రేడియేషన్‌లో వచ్చే తలనొప్పి, చర్మ సమస్యలు, బలహీనత, వాంతులు, మూత్రం లేదా మోషన్‌లో రక్తం పడటం వంటి దుష్ప్రభావాలనుఈ టెక్నాలజీతో పూర్తిగా నివారించవచ్చు.సాధారణంగా ఎక్కువ రోజులు సాగే ఈ చికిత్సను, ఎమ్మార్ లైనక్ ద్వారా కేవలం 5 రోజుల్లోనే పూర్తి చేయవచ్చు. ఇది రోగులకు శారీరకంగా, మానసికంగా పెద్ద ఉపశమనం."ప్రోస్టేట్, రెక్టల్, యుటరస్, సర్విక్స్, బ్లాడర్, లంగ్, ప్యాంక్రియాస్ ,బ్రెయిన్ ట్యూమర్ల వంటి క్లిష్టమైన క్యాన్సర్లకు ఈ టెక్నాలజీ అద్భుతంగా పనిచేస్తోంది. ముఖ్యంగా బ్రెయిన్ ట్యూమర్లలో మిల్లీమీటర్ స్థాయిలో రేడియేషన్‌ను ఖచ్చితత్వంతోఇవ్వగలుగుతున్నాం. దేశంలోనే తొలిసారిగా రెండేళ్ల క్రితం యశోదా హాస్పిటల్స్ దీనిని ప్రవేశపెట్టి విజయవంతంగా సేవలందిస్తుందని డాక్టర్ ఎం. సునీత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా అత్యంత అరుదుగా లభించే ఇలాంటి అత్యాధునిక సాంకేతిక వైద్యం తెలుగు ప్రజలకు అందుబాటులోకి రావడం హర్షణీయమన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గ ప్రజలు, పరిసర ప్రాంతాల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తక్కువ ఖర్చుతోనే మెరుగైన, అంతర్జాతీయ స్థాయి వైద్య సేవలను పొంది ఆరోగ్యవంతులు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యశోదా హాస్పిటల్స్ (హైటెక్ సిటీ) మార్కెటింగ్ మేనేజర్ మధు సూధన్, టీమ్ లీడర్ హరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టును పరామర్శించిన బిఆర్ఎస్ కౌన్సిలర్స్ బృందం.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి జూన్ 14.** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో సీనియర్ జర్నలిస్ట్ పాలంచ సత్యనారాయణపై జరిగిన దాడిని భారత రాష్ట్ర సమితి పార్టీ తీవ్రంగా ఖండించింది.ఈ ఘటనపై మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సూచన మేరకు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్స్ మరియు స్థానిక నేతలు వారి స్వగృహంలో పరామర్శించినారు.దాడి మీద స్పందిస్తూ జర్నలిస్టులపై ఇలాంటి భౌతిక దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్యానికే ప్రమాదం అని పేర్కొన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టులకు రక్షణ కల్పించి శాంతిభద్రతలను కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ శివరాత్రి స్వామి, బానోతు నవీన్ నాయక్, మండల శ్రీదేవి శ్రీనివాస్, రాయిడి కీర్తిదుష్యంత్ రెడ్డి, దొమ్మటి రమ్య సంతోష్,స్థానిక నాయకులు బీరం నాగిరెడ్డి, పైసా ప్రవీణ్, గోనెల కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ పార్టీ మహిళా కార్యకర్తను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన పార్టీ ములుగు నియోజకవర్గ ఈ ఇంచార్జ్ శ్రీమతి బడే నాగజ్యోతి జగదీష్



**మంగపేట రన్ న్యూస్ జూన్ 15** మంగపేట మండలం నిమ్మగూడెం గ్రామానికి చెందిన దీ=ూ పార్టీ మహిళ కార్యకర్త అయిన మద్దెల సుమలత అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఈ రోజు దీ=ూ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బడే నాగజ్యోతి - జగదీష్ గార్లు వారి ఇంటివద్దకు చేరుకొని సుమలత గారిని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసి, త్వరలో సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకొని పార్టీ కార్యక్రమాలలో పాల్గొనాలని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల మాజీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, మాజీ మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మల్లూర్ దేవస్థాన మాజీ చైర్మన్ నూతిలకంటి ముకుందం, చల్లగురుగుల తిరుపతి, రావుల రమణ,పంజాల సత్యం, గుడివాడ శ్రీహరి,బీసా సాంబయ్య,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వేషాలపల్లి లో అనుమానాస్పద స్థితిలో వృద్ధుడు మృతి.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి జూన్ 14.** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వేషాలపల్లి గ్రామంలో కడారీ సమ్మయ్య అనే 70 సంవత్సరాల వృద్ధుడు అనుమానాస్పద మృతి.రాత్రి మేకల మంద వద్ద కాపల కోసం పడుకున్న వ్యక్తి మృతి చెందడంతో క్లూస్ టీమ్ తో దర్యాప్తు చేపడుతున్న పోలీసులు.

## విద్య రంగాన్ని విధ్వంసం చేస్తున్న ప్రభుత్వాలపై సంఘటితంగా పోరాడుదాం!..

పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వి, ప్రధాన కార్యదర్శి సాయిబోలా అనిల్.

పిడిఎస్ యు రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు విజయవంతం.




**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి జూన్ 14.** పిడిఎస్ యు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండలం బిజ్వర్ గ్రామంలో జూన్ 11 నుండి 14 వరకు నాలుగు రోజుల పాటు నిర్వహించిన రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు ఆదివారం విజయవంతంగా ముగిశాయి.ఈ శిక్షణ తరగతుల్లో విద్యార్థి ఉద్యమాల చరిత్ర, భారత విద్యా వ్యవస్థ, విద్యార్థుల సమస్యలు, ప్రజాస్వామ్య హక్కులు, శాస్త్రీయ దృక్పథం, సామాజిక మార్పులో విద్యార్థుల పాత్ర, రచనా నైపుణ్యాలు తదితర అంశాలపై వివిధ రంగాల ప్రముఖులు బోధించారు.ఈ క్లాసుల ముగింపు సందర్భంగా పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృధ్వి, ప్రధాన కార్యదర్శి సాయిబోలా అనిల్ లు మాట్లాడుతూ నాలుగు రోజుల శిక్షణ ద్వారా విద్యార్థులు సమాజం పట్ల బాధ్యతతో, విద్య రంగ సమస్యల పరిష్కారం కోసం పోరాడే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు అనుసరిస్తున్న సంస్కరణల ఫలితంగా ప్రభుత్వ విద్య వ్యవస్థ విధ్వంసం అవుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.మోడీ ప్రభుత్వం హయాంలో 135 పేపర్ లీకేజీ ఘటనలు జరిగి లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తు అందాకారమయిందని ఆవేదన వ్యక్తం చేశారు.మొన్న జరిగిన నీట్- యూజీ పేపర్ లీకేజీ ఘటనలకు కేంద్ర విద్యా శాఖ మంత్రి కనీస నైతిక బాధ్యత వహించకపోవడం సిగ్గుచేటు అన్నారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియోజకవర్గానికి ఒక్కటి ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామంటూనే గ్రామీణ ప్రాంతాల్లో దళిత, గిరిజన, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ విద్యాసంస్థలను మూసివేసే కుట్రలకు పాల్పడుతున్నదన్నారు.రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టడంలో పూర్తిగా విఫలమైందన్నారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం, నిరుద్యోగ సమస్యలు, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పన,పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికై, ఫీజుల దోపిడీ నుండి విముక్తి కోసం భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను ప్రకటించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కంపాటి పృథ్వీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్,రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహ రావు, మునిగేలా శివప్రశాంత్ ,దీక్షిత, రాష్ట్ర సహాయ కార్యదర్శి కర్కగణేష్,సురేష్, బోయినపల్లి అజయ్, రాష్ట్ర గర్ల్స్ కో-కన్వీనర్ పి.అనూష, రాష్ట్ర నాయకులు సీతారాం, మారుతి,ఎల్. అనిల్, లక్ష్మణ్, వెంకటేష్, అసూర్, హరీష్, నిఖిల్, బాలకృష్ణ, రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపాలిటీ కార్మికులపై ఎం.ఎఫ్.సి రెస్టారెంట్ యజమాని అనుచిత వ్యాఖ్యలు.

పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన మునిసిపాలిటీ కార్మికులు.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి జూన్ 14.** వరంగల్ జిల్లా నర్సంపేట మునిసిపాలిటీ పరిధిలో గ్రామపంచాయతీ ప్రక్కనగల ఎం.ఎఫ్.సి రెస్టారెంట్ యజమాని పెండ్యాల యాదగిరి ఆదివారం నాడు తన రెస్టారెంట్ లోని వ్యర్ధపదార్థాలు తీసుకెళ్లాలని మున్సిపాలిటీ కార్మికులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వారిపై దాడికి ప్రయత్నించడం జరిగింది. ట్రాక్టర్ నిండినది డంపు చేసిన తర్వాత మళ్లీ వచ్చి మీ చెత్త వ్యర్థ పదార్థాలను తీసుకెళ్తాము అని తెలుపగా హనుమకొండ రాజు, చింతనూరి శివ అను కార్మికులతో డ్రైవర్ కర్జల్లా శ్రీను లను నానా బూతులు తిడుతూ తన భార్య తను ట్రాక్టర్ కు అడ్డువచ్చి చెత్త వ్యర్థ పదార్థాలు ఉన్న డబ్బులను టాక్టర్ కు ఎదురుగా పెట్టడం జరిగింది. మళ్లీ వచ్చి తీసుకెళ్తామంటూ ఉంటే గొడవకు దిగుతున్న యజమానిని చూసి భయభ్రాంతులకు గురై తమ తో పని చేస్తున్న మాదాసి భరత్ ను పిలువగా తాను వచ్చి ట్రాక్టర్ నిండినది కదా సార్ మళ్లీ వచ్చి తీసుకెళ్తారు అని చెప్పుచుండగా మీరు తమాషాలు చేస్తున్నారా నా రెస్టారెంట్లోకి వచ్చి చెత్తా చెదారం తీసుకెళ్లాలి అవసరమనుకుంటే మా మరుగుదొడ్లను కూడా కడిగిపోవాలి మేము లేకుంటే మీ బ్రతికే లేదు! అంటూ అతనిపై కూడా దౌర్జన్యానికి దిగడం జరిగిందని ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొని మున్సిపాలిటీ కార్మికులు అంటే తన సొంత పని వారు కాదని ప్రజల కోసం పనిచేసేవారని వారికి తగిన మర్యాద ఇచ్చేలా ఆ యజమానిపై చర్యలు తీసుకోవాలని నర్సంపేట పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ విషయంపై స్థానిక పోలీసులు స్పందించి కార్మికుల మనోభావాలు దెబ్బతినేలా ప్రవర్తించిన ఎం.ఎఫ్.సి యజమాని పై ఎస్సీ ఎస్టీ యాక్టు పెట్టి ఇలాంటి చర్యలకు మరొకరు పాల్గొనకుండా చూడాలని కార్మికులు కోరుతున్నారు. గతంలో ఎం.ఎఫ్.సి రెస్టారెంట్ బ్యానర్ బోర్డును రోడ్డుపై పెట్టగా మునిసిపాలిటీ కమిషనర్ ఆదేశాల మేరకు తీయడం జరిగింది. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని తమపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఓరుగల్లు గడ్డపై భారతీయ సంస్కృతి మహోత్సవం కుష్ మహల్ గ్రౌండ్ వరంగల్ నల్ల దక్షశ్రీ





**వరంగల్ కోట రన్ న్యూస్** వరంగల్ కోట కాకతీయ కలవైభవం ఓరుగల్లు గడ్డపై భారతీయ సంస్కృతి మహోత్సవం కుష్ మహల్ గ్రౌండ్ వరంగల్ జిల్లా నల్ల దక్షశ్రీ భారతీయ సంస్కృతి మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది

## దైవ దర్శనానికి వెళ్లొస్తుండగా విషాదం.. బావిలోకి వ్యాన్ దూసుకెళ్లి 8 మంది భక్తులు మృతి

మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దైవ దర్శనానికి వెళ్లి తిరిగొస్తుండగా సోలాపూర్ జిల్లా తాండుల్వాడి సమీపంలో పికప్ ట్రక్కు బావిలో పడిపోయింది. ఈ ఘటనలో 8 మంది భక్తులు అక్కడికక్కడే మరణించారు. మరో ఆరుగురిని బావిలో నుంచి సురక్షితంగా బయటకు తీసినట్లు అధికారులు వెల్లడించారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సోలాపూర్ జిల్లాలోని రంజణిగావ్ గ్రామానికి చెందిన 14 మంది భక్తులు పికప్ వాహనంలో మస్వాడ్ ప్రాంతంలోని సిద్ధనాథ్ దేవాలయం దర్శించుకునేందుకు వెళ్లారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**రన్ న్యూస్,పెద్దకొడప్‌గల్:** పెద్దకొడప్‌గల్ మండల విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కమ్మరి చంద్రశేఖర్ చారి, ఉపాధ్యక్షుడిగా కమ్మరి పెద్ద హనుమాన్లు, ప్రధాన కార్యదర్శిగా అవుసల లింగం చారి, కోశాధికారిగా వడ్ల సంజీవ్ చారి ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి నాయకులు అభినందనలు తెలియజేసి సంఘ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## టి కె ఎస్ హనుమకొండ జిల్లా కార్యదర్శి వరికోలు శ్రీధర్...




**కమలాపూర్ రన్ న్యూస్** హనుమకొండ జిల్లా మండలం కమలాపూర్ వరికోల్ శ్రీధర్ తెలంగాణ రాష్ట్ర కుమ్మరుల సంఘం నూతన కమిటీ ప్రాధాన్యత కల్పిస్తూ తెలంగాణ కుమ్మర్ల సంఘం 1355/2007జిల్లా నియోజకవర్గం రాష్ట్ర కమిటీ అవకాశం కల్పిస్తానన్న. ఆకారపు మోహన్ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా మండలం కమలాపూర్ కుమ్మరి వరి కోల్ శ్రీధర్ హనుమకొండ జిల్లా కార్యదర్శి గా నియమించడం జరిగింది..! నా పై నమ్మకంతో నియమించినందుకు రాష్ట్ర కమిటీ సభ్యులందరికీ మరియు ఆకారపు మోహన్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుంటూనే గ్రామ కమిటీలు మండల కమిటీలు పూర్తి చేస్తానని విజ్ఞప్తి చేస్తున్నాను రాష్ట్ర కన్వీనర్ ఏనుగుతల యాదగిరి రాష్ట్ర కోకన్వీనర్ అమరవాది సారంగపాణి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ కొన్నే సిద్దయ్య గారు

## నర్సంపేట ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా అలువాల శ్రీనివాస్.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి జూన్ 14.** వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడిగా పాత మగ్దూంపురం గ్రామాలకు చెందిన అలువాల శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నర్సంపేట నియోజకవర్గం లో జిల్లా అధ్యక్షులు దండా నరేష్ ఆదేశాల మేరకు జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, దారావత్ సురేందేర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మడతలపాటి ఆనంద్, దుగ్గొండి మండల అధ్యక్షులు రవిల అధ్యక్షత నర్సంపేట మండలం కమిటీనీ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వర్కింగ్ ప్రెసిడెంట్ గా బూస బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శిగా రాయపూరి శారద, అధికార ప్రతినిధిగా నునావత్ సునీత, ఉపాధ్యక్షులుగా గంధం రాజ్ కుమార్, మూడు మంగ్య, కోశాధికారిగా వీరమల్ల శిరీష, సహాయ కార్యదర్శిగా కారు సారయ్య, కార్యదర్శులుగా ఎండి అఫ్జల్ పాషా, ధరావత్ రజన్ కుమార్, భాష బోయిన శ్రీను, గౌరవ సలహాదారులుగా జాటోతు బద్రి బాలాజీ లను ఎన్నుకున్నారు.

## రోటవేటర్లో పడి రైతు దుర్మరణం.





**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి జూన్ 14.** వరంగల్ జిల్లా సంగం మండలం గవిచర్ల గ్రామ శివారులోని ఉన్నత పాఠశాల సమీపంలో ఆదివారం విషాదం చోటుచేసుకుంది.వ్యవసాయ భూమిని ట్రాక్టర్తో దున్నుతుండగా రైతు అల్లం అనిల్ ప్రమాదవశాత్తు రోటవేటర్లో పడిపోయాడు.తీవ్ర గాయాలవడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భారతదేశానికి ఎలాంటి సంక్షోభం లేదు

ప్రధాని నరేంద్ర మోదీని విమర్శించే క్రమంలో రాహుల్ గాంధీ, దేశ ప్రజలు సాధించిన విజయాలను తక్కువ చేసి మాట్లాడుతున్నారని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దేశంలో ఎలాంటి సంక్షోభం లేకపోయినా, రాహుల్ గాంధీ ఊహాజనిత భయాలను సృష్టిస్తున్నారని ఆమె మండిపడ్డారు. లోక్‌సభలో మాట్లాడిన ప్రతిసారీ దేశంలో అన్ని వ్యవస్థలూ కుప్పకూలిపోయినట్లు చిత్రీకరించే ప్రయత్నం చేస్తుంటారని విమర్శించారు. కరోనా, పశ్చిమాసియా సంక్షోభం వంటి సవాళ్లు ఎదురైనా భారత్ అద్భుతమైన ప్రగతిని సాధించిందని నిర్మలా తెలిపారు. అయినా రాహుల్ గాంధీ ఉద్దేశపూర్వకంగా వాటిని విస్మరిస్తున్నారని ఆరోపించారు. కేంద్రంలో ఎన్?డీఏ ప్రభుత్వం 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం బెంగళూరులో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప సమావేశంలో పాల్గొన్న ఆమె రాహుల్?పై తీవ్ర విమర్శలు చేశారు. "లోక్‌సభలో కాంగ్రెస్ ప్రతిపక్ష నేత మాట్లాడిన ప్రతిసారీ ప్రతీదానిని తప్పుపట్టడానికి ప్రయత్నిస్తున్నారు. ఆయన ప్రధాని మోదీని, కేంద్ర ప్రభుత్వాన్ని తక్కువ చేసి చూపిస్తున్నాని అనుకుంటున్నారు. కానీ వాస్తవానికి భారతదేశ ప్రజల విజయాలనే ఆయన తక్కువ చేసి చూపిస్తున్నారు. త్వరలో దేశంలో పెద్ద విపత్తు సంభవిస్తుందని రాహుల్ చెబుతున్నారు. కానీ అది అవాస్తవం. భారతదేశం అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని మా ప్రభుత్వం మాత్రమే చెప్పడం లేదు. జీడీపీ గణాంకాలతోపాటు, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తోంది. పశ్చిమాసియా సంక్షోభంతో చమురు సరఫరాలో అస్థిరత నెలకొన్నా, ప్రధాని మోదీ తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయాలతో దేశంలో ఇంధన సరఫరాకు ఆటంకాలు ఏర్పడలేదు. కానీ



రాహుల్ భారత్ ఇబ్బందుల్లో ఉందనే భావనను ప్రజల్లో కల్పించడానికి ప్రయత్నిస్తున్నారు."

### సవాళ్లు ఉన్నాయ్?!

భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఇంధన సరఫరాకు ఆటంకాలు, అవి ప్రపంచ వాణిజ్యపై చూపే ప్రభావాన్ని నిర్మలా సీతారామన్ వివరిస్తూ, ఈ సవాళ్లు కేవలం ముడిచమురు, ఎల్?పీజీ ధరల హెచ్చుతగ్గులకే పరిమితం కాలేదని అన్నారు. "ఈ సవాళ్లు ముడి చమురు, ఎల్‌పీజీ ధరలపైనే కాకుండా అంతర్జాతీయ షిప్పింగ్ (రవాణా)పై కూడా ప్రభావం చూపుతాయి. యుద్ధ వాతావరణం ఉన్న ప్రాంతాల గుండా ఓడలను పంపడానికి షిప్పింగ్ కంపెనీలు వెనుకాడతాయి. ఓడలపై దాడులు జరిగే ప్రమాదం ఉన్నందున ఇన్సూరెన్స్ ప్రీమియంలు పెరుగుతాయి. సరకు రవాణా చేసే ఓడ ఖాళీగా ఉన్నా, ముడి చమురుతో ఉన్నా బీమా ఖర్చులు మాత్రం గణనీయంగా పెరగడం ఖాయం. అయినప్పటికీ దేశానికి ఇంధన సరఫరా నిరంతరం అందేలా చూడడం కోసం చివరికి ఆ ఖర్చులన్నింటినీ భరించాల్సి ఉంటుంది. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లోనూ మోదీ సర్కార్? మన ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఇంధన సరఫరా జరిగేలా చూసింది. కానీ దురదృష్టవశాత్తు వీటిలో ఏదీ ప్రతిపక్ష నేతకు పట్టడం లేదు" అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

### మోదీ హయాంలోనే అభివృద్ధి

ఇక మోదీ 12 ఏళ్ల పాలన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో కొనసాగిందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఆయన పాలనలో దేశంలో పేదరికం తగ్గిందని, ఇంటింటికీ మంచి నీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, ఉచిత ఎల్?పీజీ కనెక్షన్లు, ఆహార భద్రత కార్యక్రమాలు చేరేలా చూశామని పేర్కొన్నారు. మోదీ 12 ఏళ్ల పాలనాకాలంలో 25 కోట్ల మంది భారతీయులు పేదరికం నుంచి బయటపడ్డారని చెప్పారు. 2013-14లో దేశంలో తీవ్రమైన పేదరికం 29.17 శాతం ఉండగా, అది ఇప్పుడు 11.28 శాతానికి తగ్గిందన్నారు. గ్రామీణ పారిశుద్ధ్య కార్యక్రమాల కింద 12 కోట్ల మరుగుదొడ్లు నిర్మించి, నూటికి నూరు శాతం కవరేజీ సాధించామని పేర్కొన్నారు. అలాగే జన్? ధన్ ఖాతాలు, ఆధార్?, మొబైల్ కనెక్టివిటీని, డిజిటల్ పబ్లిక్? ఇన్?ఫ్రాస్ట్రక్చర్?ను అభివృద్ధి చేశామని తెలిపారు. దీని వల్ల నేడు దేశంలో 58 కోట్ల జన్?ధన్ ఖాతాలు, 144 కోట్లు ఆధార్ గుర్తింపు కార్డులు, 125 కోట్ల మొబైల్ కనెక్షన్లు ఉన్నాయని గుర్తు చేశారు. యూపీఐ డిజిటల్ లావాదేవీలకు ప్రపంచస్థాయి నమూనాగా మారిందని అన్నారు. విజన్? 2047ను ప్రస్తావిస్తూ, "దీనిని సాధించడానికి ఇంకా 21 ఏళు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఇది చాలా సుదూరంగా కనిపించవచ్చు. కానీ దీనిని సాధించడానికి మనమంతా కృషి చేయాలి. తద్వారా సబ్?కా సాత్?, సబ్?కా వికాస్? స్ఫూర్తితో 2047 నాటికి మన దేశం వికసిత్ భారత్?ను సాధించగలం" అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

# అమెరికా ఆదేశాలను మోదీ పాటిస్తున్నారు

ఒమన్ తీర ప్రాంతంలో అమెరికా జరిపిన దాడుల్లో ముగ్గురు భారతీయ నావికులు మృతిచెందిన ఘటన దేశంలో రాజకీయంగా తీవ్ర దుమారం రేగుతోంది. ఈ దాడులపై విచారం వ్యక్తం చేయకపోగా, భారత్‌ను ఉద్దేశించి అమెరికా హెచ్చరికలు జారీ చేయడాన్ని కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ తీవ్రంగా తప్పుపట్టారు. ప్రధాని నరేంద్ర మోదీ ఒక విధేయుడైన సేవకుడిలా అమెరికా ఆదేశాలను పాటిస్తున్నారంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.

"ముగ్గురు భారతీయులు మరణానికి కారణమైన అమెరికా కనీసం క్షమాపణలు కూడా చెప్పలేదు. పైగా ఆదేశాలు జారీ చేస్తోంది. అమెరికా సైనిక ఆదేశాలను తక్షణమే పాటించాలని, ఎలాంటి ఉల్లంఘనను తాము సహించబోమని అమెరికా అంటోంది. సార్వభౌమాధికారం ఉన్న ఏ దేశమైనా ఇలాంటి భాషను సహిస్తుందా? కానీ ప్రధాని మోదీ మాత్రం విధేయుడైన సేవకుడిలా అమెరికా ఆదేశాలను పాటిస్తున్నారు. రాజీ పడ్డ వ్యక్తి భారత గౌరవాన్ని కాపాడలేరు. లోపభూయిష్టమైన ప్రధాని పాలనలో, భారతీయుడిగా ఉండటం అంటే దయనీయమైన దుస్థితిని ఎదుర్కోవడమే. విదేశీ శక్తులు మన పౌరులను చంపుతున్నాయి. మన ప్రభుత్వం ఒక విధేయ సేవకుడిలా తలవంచి ఆదేశాలను పాటిస్తుంది."

మరోవైపు, ఒమన్ తీర ప్రాంతానికి సమీపంలో ఉన్న ఓ చమురు ట్యాంకర్‌లో అనారోగ్యంతో మృతి చెందిన భారతీయ నావికుడు నిశాంత్ ఉర్తనాథన్? మృతదేహాన్ని, వెంటనే స్వదేశానికి తీసుకురావాలని రాహుల్? డిమాండ్? చేశారు. అతడి మృతదేహం కుళ్లిపోయేస్థితికి వచ్చిందని, మీ సెలెస్టియల్ భారత కెప్టెన్ చెప్పినట్లు పేర్కొన్న ఒక పోస్ట్‌ను



రాహుల్? ట్యాగ్ చేశారు. ఒమన్‌లోని దుక్మ్ పోర్టులో నిలిచి ఉన్న ఒక నౌకలో వైద్యపరమైన సమస్యల కారణంగా అతడు మరణించినట్లు మస్కట్‌లోని భారత రాయబార కార్యాలయం పేర్కొంది. అతని పార్థివ దేహం ప్రస్తుతం దుక్మ్ పోర్టులోని నౌకలోనే ఉందని, త్వరగా భారతదేశానికి తీసుకురావడానికి అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపింది. నౌకా యాజమాన్య సంస్థతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని, సంబంధిత భాగస్వాములందరితో సమన్వయం చేస్తున్నామని చెప్పింది.

### మోదీపై తీవ్ర విమర్శలు చేసిన ఖర్గే

మరోవైపు, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. భారతీయ నావికులు చనిపోయి మూడు రోజులు గడిచినా, ప్రధాని మోదీ ఎందుకు స్పందించడం లేదన్నారు. "నావికుల మృతిపై కనీసం ఒక సంతాప సందేశం గానీ, బహిరంగ ప్రకటన గానీ రాలేదు. దేశాన్ని తలవంచనివ్వనని మీరు(మోదీ) అన్నారు, కానీ దేశ ప్రతిష్టను, సార్వభౌమాధికారాన్ని మీరు ఎంతగా దిగజార్చారో చెప్పడానికి ఇప్పుడు ప్రత్యేక సాక్ష్యాలు అవసరం లేదు. జాతీయ ప్రయోజనాలు కేంద్రం రోజువారీగా తాకట్టు పెడుతోంది. 'విశ్వగురు' అనే ప్రచారంతో నిజాలను కప్పిపుచ్చుతోంది. ప్రశ్నలకు సమాధానాలు లేని ఈ సమయంలో, మౌనం అనేది బాధ్యతాయుతమైన సమాధానం కాబోదు. దేశానికి స్పష్టత అవసరం. అలాగే మృతుల కుటుంబాలకు న్యాయం జరగాలి" అని ఖర్గే పేర్కొన్నారు. అలాగే, అగ్రరాజ్యం జరిపిన దాడిలో ముగ్గురు భారతీయులు మరణించడంపై విచారం వ్యక్తం చేశారు.

ఇక, పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నడుమ ఏప్రిల్? 13న హర్మూజ్? జలసంధిపై అమెరికా నౌకా దిగ్బంధనాన్ని విధించింది. ఫలితంగా, ఇస్లామిక్ రిపబ్లికన్? ఓడరేవులకు నౌకల రాకపోకలు నిలిచిపోయాయి. అయితే ఇటీవల, ఒమన్ తీరంలో భారత సిబ్బందితో ఉన్న మూడు నౌకలపై దాడి జరిగింది. వాటిలో ఒక దాడిలో బుధవారం ముగ్గురు భారతీయ నావికులు మరణించారు. ఈ నేపథ్యంలో భారత నావికుల మరణంపై విదేశాంగ మంత్రి జైశంకర్?, మార్కో రూబియోకు ఫోన్ చేసి నిరసన వ్యక్తం చేశారు. అయితే, అమెరికా దిగ్బంధనాన్ని ఉల్లంఘించడాన్ని, ఇరాన్ చమురును అక్రమంగా రవాణా చేయడాన్ని సహించబోమని రూబియో నొక్కిచెప్పారని వాషింగ్టన్‌లో పిగాట్ చెప్పారు. వాణిజ్య నౌకలపై ఇటువంటి ప్రాణాంతక చర్యలు సమర్థనీయం కాదని, రూబియోతో మాట్లాడిన అనంతరం జైశంకర్ ఎక్స్?లో పోస్ట్ చేశారు. అంతకుముందు, ఒమన్ తీరంలో భారతీయ నావికులపై జరిగిన దాడులు ఆమోదయోగ్యం కాదని, దిల్లీలో అమెరికా తాత్కాలిక రాయబారి జాసన్ మీక్స్‌ను పిలిపించి నిరసన వ్యక్తం చేసింది.

## ఈ ఎక్స్‌ప్రెస్ ఆగేదేలేదు

**పారిస్:** ఫ్రాన్స్‌లో జరిగిన 'భారత్ ఇన్నోవేట్స్' కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ భారత్-ఫ్రాన్స్ భాగస్వామ్యాన్ని ప్రశంసించారు. రెండు దేశాలు ఉమ్మడి విలువలు, ఉమ్మడి ప్రయోజనాలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నాయని చెప్పారు. భారత్-ఫ్రాన్స్ భాగస్వామ్యం భద్రత నుంచి స్థిరమైన అభివృద్ధి వరకు విస్తరించిందని ప్రధాని మోదీ అన్నారు. "ప్రస్తుతం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థ భారత్‌దే. ఈ 'రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్' ఆగదు. ఇది కొనసాగుతూనే ఉంటుంది. స్టార్టప్‌ల సంఖ్య కూడా పెరుగుతూనే ఉంటుంది. భారత్‌తో కలిసి పనిచేయండి. ప్రపంచం కోసం సాంకేతికను అభివృద్ధి చేయండి. భారత్ వేగంగా, విస్తృత స్థాయిలో ఆవిష్కరణలు చేస్తోంది. స్థిరమైన భవిష్యత్తు కోసం ఆవిష్కరణలు చేస్తోంది. ప్రపంచం మొత్తానికి ఉపయోగపడే ఆవిష్కరణలు చేస్తోంది. సాంకేతికత, ఆవిష్కరణలు, విధానాలు అన్నీ మనుషుల అవసరాలు, సంక్షేమం, జీవన నాణ్యతను మెరుగుపరచడాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని చేస్తున్నాం. ఆవిష్కరణ భారత్ డీఎన్ఏలో ఉంది. గత 12 ఏళ్లలో భారత్ బలమైన ఆవిష్కరణ వ్యవస్థను నిర్మించింది. భారత్-ఫ్రాన్స్ మధ్య ప్రత్యేక భాగస్వామ్యం ఉంది. ఇందులో నమ్మకం, ఆవిష్కరణ, స్ఫూర్తి, ఉమ్మడి దార్శనికత ఉన్నాయి. భారత్ యువ ఆవిష్కర్తలు మానవాళి మొత్తానికి ఉపయోగపడే వాటిని కనుగొంటున్నారు" అని ప్రధాని మోదీ చెప్పారు.

### భారత్‌పై మెక్రాన్ ప్రశంసల జల్లు

ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ భారత్ ఆవిష్కరణ వ్యవస్థను ప్రశంసించారు. భారత్ తమ దేశంలో నిర్వహించిన తొలి 'భారత్ ఇన్నోవేట్స్' కార్యక్రమానికి ఆతిథ్యం ఇవ్వడాన్ని గౌరవంగా భావిస్తున్నామని చెప్పారు. స్వాతంత్ర్యం తర్వాత అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగిన నాయకుడిగా నిలిచిన ప్రధాని మోదీకి అభినందనలు తెలిపారు.

"భారత్ ఆవిష్కరణలు చేస్తోందా లేదా అన్నది ప్రశ్న కాదు. భారత్‌తో కలిసి ఎవరు ఆవిష్కరణలు చేస్తారు అన్నదే అసలు ప్రశ్న" అని మాక్రాన్ అన్నారు. భారత్‌కు చెందిన ప్రముఖ స్టార్టప్‌లు, ఆవిష్కర్తలకు ఆతిథ్యం ఇవ్వడం ఫ్రాన్స్‌కు గర్వకారణమని చెప్పారు.

భారత్ సాంకేతిక విజయాలను ప్రస్తావిస్తూ చంద్రయాన్ - 3 ల్యాండింగ్ విజయాన్ని ఉదాహరణగా చూపించారు. ఆ మిషన్ భారత్ ఆవిష్కరణ శక్తి, అమలు సామర్థ్యం, పారిశ్రామిక నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటిందని అన్నారు. "పరిశోధన, ఆవిష్కరణ, అత్యాధునిక సాంకేతిక రంగాల్లో భారత్ వేగంగా ముందుకెళ్తోంది. ప్రపంచ ఆవిష్కరణ నాయక దేశంగా అవతరిస్తోంది" అని మాక్రాన్ చెప్పారు. కృత్రిమ మేధస్సు, వాతావరణ మార్పు వంటి కీలక రంగాల్లో భారత్-ఫ్రాన్స్ మధ్య నిజమైన భాగస్వామ్యం ఉందని ఆయన పేర్కొన్నారు. పౌర అణుశక్తి రంగంలో, ముఖ్యంగా చిన్న మాడ్యులర్ అణు రియాక్టర్ల విషయంలో సహకారాన్ని మరింత విస్తరించే అవకాశం ఉందని చెప్పారు.

## మెజారిటీ సాధన దిశగా ఎన్‌డీఏ అడుగులు

-మొదటిపేజీ తరువాయి

తలెత్తిన అంతర్గత తిరుగుబాటు బలాన్ని చేకూర్చే అవకాశం ఉంది. రాజ్యసభలో ప్రస్తుతం ఎన్?డీఏ బలం 148 కాగా, ఝార్ఖండ్, మిజోరాంలో స్వతంత్ర స్థానాల ఎన్నికల ద్వారా మరో మూడు సీట్లు కూటమి ఖాతాలో పడనున్నాయి. దీనికి తోడు, తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన ముగ్గురు రాజ్యసభ ఎంపీలు రాజీనామా చేయడంతో, బంగాల్ ఉపఎన్నికల తర్వాత ఆ మూడు స్థానాలను కూడా ఎన్‌డీఏ గెలుచుకోనుంది. దీంతో ఎగువ సభలో ఎన్?డీఏ బలం 154కి చేరనుంది. రాజ్యసభలో మూడింట రెండొంతుల మెజారిటీ సాధించాలంటే 163 స్థానాలు ఉండాలి. దీనికి ఎన్‌డీఏ కూటమి కేవలం 9 స్థానాల దూరంలో ఉంటుంది. రానున్న రోజుల్లో మరికొందరు టీఎంసీ ఎంపీలు (సుమారు 20 మంది) రాజీనామా చేసే అవకాశం ఉంది. ఈ కారణంగా ఎన్?డీఏ సులభంగానే 163 మార్కును దాటి, కీలక బిల్లుల ఆమోదానికి అవసరమైన సంఖ్యాబలాన్ని సాధించే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

ఈ ఏడాది నవంబర్‌లో ఉత్తరప్రదేశ్ నుంచి 10 మంది రాజ్యసభ ఎంపీలు పదవీ విరమణ చేయనున్నారు. గత యూపీ అసెంబ్లీలో సమాజ్‌వాదీ పార్టీకి బలం పెరగడం వల్ల అక్కడ కొన్ని స్థానాలను ఎన్?డీఏ కోల్పోయే ప్రమాదం ఉంది. మరోవైపు ప్రతిపక్ష 'ఇండియా' కూటమి బలం క్రమంగా క్షీణిస్తోంది. డీఎంకేకు చెందిన 8 మంది, ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ముగ్గురు రాజ్యసభ ఎంపీలు కూటమికి దూరం కావడంతో ప్రస్తుతం 'ఇండియా' కూటమి బలం రాజ్యసభలో 64కి పడిపోయింది. వైఎస్సార్ కాంగ్రెస్‌కు 7 సీట్లు ఉండగా, బిజూ జనతా దళ్‌కు 6 సీట్లు ఉన్నాయి.